RNI NO.TELTEL/2023/90455

మన ప్రజా ప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు
సంప్రదించండి
7382966665
7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 141 బుధవారం, మార్చి 19 2025, పేజీలు - 4 వెల : 2/-
https://epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

## సునీత విజయాల పట్ల భారత్ గర్విస్తోంది

# సునీతా విలియమ్స్‌కు మోడీ లేఖ



**న్యూఢిల్లీ,మార్చి18:** భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్ కొన్ని నెలల ఎదురుచూపుల తర్వాత పుడమికి తిరిగి వస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ స్పందించారు. మిమ్మల్ని భారత్‌లో చూసేందుకు ఎదురుచూస్తున్నాం అని సునీతకు లేఖ రాశారు. ఆమె సురక్షితంగా భూమిపైకి తిరిగి రావా లని, ఆరోగ్యంగా ఉండాలని మోదీ ఆకాంక్షించారు. సునీత సాధించిన విజయాల పట్ల 140 కోట్లమంది భారతీయులు గర్వంగా ఉన్నారని పేర్కొన్నారు. యూఎస్ పర్యటనకు వెళ్లినప్పుడు.. మీ గురించి అడిగి తెలుసుకున్నాను. మీరు వేలాది కి.మీ. దూరంలో ఉన్నప్పటికీ.. మా హృదయాలకు దగ్గరగా ఉన్నారు. మీ అంతరిక్షయాత్ర విజయం సాధించాలని మేమంతా కోరుకుంటున్నాం. మీరు తిరిగి వచ్చిన తర్వాత మిమ్మల్ని భారత్‌లో చూసేందుకు ఎదురుచూస్తున్నాం. తన కుమార్తెలకు ఆతిథ్యం ఇవ్వడం పట్ల భారత్ సంతోషంగా ఉంటుందని మోదీ తన లేఖలో పేర్కొన్నారు. మార్చి ఒకటిన రాసిన లేఖను కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. ఈ లేఖ పట్ల సునీత సంతోషం వ్యక్తంచేశారు. దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. సునీతా విలియమ్స్, వ్యోమగామి బుచ్ విల్మోర్, మరో ఇద్దరు ఆస్ట్రోనా ట్‌లతో కలిసి వారు భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుజామున 3.27 గంటలకు పుడమికి చేరుకుంటారని అమెరికా అంతరిక్ష సంస్థ నాసా ప్రకటించిన విషయం తెలిసిందే. 2024 జూన్ 5న ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక 'స్టార్‌లైనర్'లో సునీత, విల్మోర్‌లు ఐఎస్ఎస్‌కు చేరుకున్నారు. వారం రోజులకే తిరిగి భూమిని చేరుకోవాల్సి ఉంది. అయితే, స్టార్‌లైనర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వ్యోమగాములు లేకుండానే అది భూమికి తిరిగొచ్చింది. నాటినుంచి సునీత, విల్మోర్‌లు ఐఎస్ ఎస్‌లోనే చిక్కుకుపోయారు. ఎట్టకేలకు వీరి రువురు తిరిగి భూమికి వస్తున్నారు. బుధవారం తెల్లావరుజామున వీళ్లు భూమ్మీదకు రానున్నారు. ఈ సందర్భంగా సునీత విలియమ్స్‌కు ప్రధాని నరేంద్ర మోదీ లేఖ రాశారు. సునీత విలియమ్స్ సురక్షితంగా భూమ్మీదకు రావాలని మొత్తం ప్రపంచం ఎదురుచూస్తోందని..మోదీ పేర్కొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లుకు

# శాసనసభ ఆమోదం

### ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చలో సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్,మార్చి18:** ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ శాసనసభ ఆమోదం తెలిపింది. స్వాతంత్యం వచ్చినప్పటి నుంచి దళితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటోందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పార్టీలో, ప్రభుత్వంలో ఎస్సీలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో అవకాశాలు ఇచ్చిందన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. బాబూ జగ్జీవన్‌రామ్‌కు కేంద్రంలో వివిధ శాఖల బాధ్యతలు అప్పగించి గౌరవించింది. దేశంలోనే తొలిసారిగా ఎస్సీ వ్యక్తి దామోదరం సంజీవయ్యను సీఎంగా చేసింది కాంగ్రెస్ పార్టీ. ఉమ్మడి రాష్ట్రంలోనూ ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరిగింది. దశాబ్దాలుగా సాగిన పోరాటంలో ఎంతో మంది ప్రాణాలు అర్పించారు. 2004లో ఉషా మెహ్రా కమిటీ- వేసి సమస్య పరిష్కరించడానికి కాంగ్రెస్ ప్రయత్నించింది. ఇన్నాళ్లకు నేను సీఎంగా ఉండగానే సమస్య పరిష్కారం కావటం సంతోషకరం. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన గంటలోపే ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా నిర్ణయం ప్రకటించాం. వెంటనే ఉత్తమ్ నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం నియమించాం. మంత్రివర్గ ఉపసంఘం సూచన మేరకు షమీమ్ అక్తర్ కమిషన్ నియమించాం.

## పోలింగ్ స్టేషన్ల వారీగా

# ఓటింగ్ శాతం నమోదు




**న్యూఢిల్లీ,మార్చి18:** భారత ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. పోలింగ్ బూత్‌ల వారీగా ఓటర్ల ఓటింగ్ శాతాన్ని తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలనే డిమాండ్‌పై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుకు తెలిపింది. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ ముగిసిన 48 గంట ల్లోపు పోలింగ్ స్టేషన్ల వారీగా ఓటర్ల ఓటింగ్ శాతం డేటాను తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసేలా ఈసీని ఆదేశించాలని 2019లో టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా, ఎన్జీఓ అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ పిటిషన్లు దాఖలు చేశాయి. ఈ రెండు పిటిషన్లపై మంగళవారం చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, న్యాయమూర్తులు సంజయ్ కుమార్, కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పోల్ ప్యానెల్ తరపున సీనియర్ న్యాయవాది మణీందర్ సింగ్ వాదనలు వినిపించారు. ఈ ఫిర్యాదును చర్చించడానికి ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ సమావేశమయ్యారని.. పిటిషనర్లు ఆయనను కలిసి వారి సమస్యలను పరిష్కరించుకోవచ్చని ధర్మాసనానికి తెలిపారు. పోలింగ్ బూత్‌ల వారీగా ఓటర్ల ఓటింగ్ శాతాన్ని తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలనే డిమాండ్‌పై చర్చించడానికి ఈసీ సిద్ధంగా ఉందన్నారు.

## తెలంగాణ రైల్వేల

# అభివృద్ధికి కేంద్రం చేయూత



**న్యూఢిల్లీ,మార్చి18:** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి, తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేస్తామని ఆ పార్టీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి వివక్ష చూపడం లేదన్నారు. దేశంలో రైల్వే పనితీరుపై రాజ్యసభలో జరిగిన చర్చలో బీజేపీ ఎంపీ లక్ష్మణ్ పాల్గొని, మాట్లాడారు. తాజాగా కేంద్రం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్‌లో తెలంగాణలో రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధికి రూ.5,337 కోట్లు కేటాయిం చిందని వెల్లడించారు. 2009 నుంచి 2014 వరకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి ఏపీకి కేవలం రూ.886 కోట్లు- కేటాయి ంచిందని చెప్పారు. ప్రస్తుతం తెలంగాణలో రూ.40 వేల కోట్ల పనులు ఆన్ గోయింగ్‌లో ఉన్నాయని తెలిపారు. 2014 నుంచి తెలంగాణలో 753 కిలోమీటర్ల కొత్త రైల్వే ట్రాక్‌ల నిర్మాణం పూర్తి చేశామని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో ఏడాదికి 17 కిలోమీ టర్ల రైల్వే ట్రాక్ నిర్మాణం జరిగితే, ప్రస్తుతం 68 కిలోమీటర్ల నిర్మాణం జరుగుతున్నదని వెల్లడించారు. అన్ని రైల్వే లైన్లలో 100 శాతం విద్యుద్దీకరణ పూర్తి చేశా మని చెప్పారు. అమృత్ స్టేషన్స్ స్కీం కింద రాష్ట్రంలోని 40 రైల్వే స్టేషన్లను ఆధునీ కరించామని తెలిపారు. బ్రిటీ-ష్ కాలంలో నిర్మించిన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణకు రూ.715 కోట్లు-, హైద రాబాద్ స్టేషన్‌కు రూ.327 కోట్లు- కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలోని ఏడు జిల్లాలను కవర్ చేస్తూ 5 వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయని, ఏపీతో కలుపుకొని తెలుగు రాష్ట్రాలకు 13 వందే భారత్ రైళ్లను కేంద్రం కేటాయించిందన్నారు. ఇందిరా గాంధీని గెలిపించి పార్లమెంట్‌కు పంపిన మెదక్ నియోజకవర్గానికి కూడా మోదీ సర్కార్ మూడు రైల్వే స్టేషన్లు కేటాయించిందని తెలిపారు.




## నేడు అసెంబ్లీలో

### బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి

**హైదరాబాద్,మార్చి18:** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం.. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను బుధ వారం శాసనసభలో ప్రవేశపెట్టనుంది. రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో బుధవారం ఉదయం 11.14 గంటలకు ప్రవేశపె ట్టనున్నారు. బడ్జెట్‌ను ముందుగా కేబినేట్ ఆమోదించాల్సి ఉంటుంది. దీంతో ఉదయం 9.30 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం కానుంది. అసెంబ్లీ కమిటీ హాలులో మంత్రివర్గ సమావేశమై బడ్జెట్‌కు ఆమోదం తెలుపనుంది.

### కుంభమేళా ఓ అద్భుత కార్యక్రమం

లోక్‌సభలో ప్రధాని మోడీ అభినందనలు



**న్యూఢిల్లీ,మార్చి18:** కుంభమేళా ద్వారా భారత వైభవాన్ని యావత్ ప్రపంచం వీక్షించిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీఅన్నారు. ఎంతో పరమపవిత్రంగా ఈ క్రతువు జరిగిన తీరు ప్రపంచాన్ని కూడా అబ్బురపరచిందని అన్నారు. మంగళవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ లోక్‌సభలో కుంభమేళా గురించి ప్రస్తావించారు. ప్రయాగరాజ్‌లో కుంభమేళా విజయవంతంగా నిర్వహించడం సమిష్టి కృషికి అసలైన ఉదాహరణ అని వ్యాఖ్యానించారు. కుంభమేళా విజయవంతం చేసేందుకు ఎందరో తమ వంతు పాత్ర పోషించారు.

# కుంభమేళా విజయవంతం సరే..

## తొక్కిసలాట మృతులకు కనీసం నివాళి ఏదీ



**న్యూఢిల్లీ,మార్చి18:** మహాకుంభమేళ విజయవంతం కావడంపై ప్రధాని మోదీ పార్లమెంటులో స్పందించినా... తొక్కిసలాట ఘటనలో మరణించిన వారికి ఆయన నివాళులర్పించ లేదని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. మంగళవారం లోక్ సభలో వెలుపల ఎంపీ రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ప్రయాగ్ రాజ్ వేదికగా నిర్వహించిన మహాకుంభమేళ విజయవంతం కావడంపై ఉత్తరప్రదేశ్ ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారని చెప్పారు. కానీ ఈ ప్రయాగ్ రాజ్‌లో జరిగిన తొక్కిసలాటలో పలువురు మరణించారని... వారికి ప్రధాని మోదీ నివాళులర్పించలేదని చెప్పారు. కుంభమేళా అంటే.. చరిత్ర, సంస్కృతి, సంప్రదాయమని రాహుల్ గాంధీ అభివర్ణించారు. ఆ క్రమంలో ప్రధాని మోదీ వ్యాఖ్యల తో తాము పూర్తిగా ఏకభవీ స్తామ న్నారు. కానీ తొక్కిసలాట ఘటనలో మరణి ంచిన వారికి ఘనంగా నివాళులు అర్పించక పోవడం పట్ల ఆయన తన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. అలాగే ఈ కుంభమేళ కారణంగా తమకు ఉపాధి లభిస్తోందని యువత ఆశించిదని చెప్పారు. కానీ వారి ఆశలపై నీళ్లు చల్లారన్నారు. అయితే మనది ప్రజాస్వామ్య దేశమని.. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష నాయకుడికి సభలో మాట్లాడే అవకాశం ఉంటుందన్నారు. కానీ తనకు సభలో మాట్లాడే అవకాశం మాత్రం ఇవ్వడం లేదని పేర్కొన్నారు. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26వ తేదీ వరకు దాదాపు 45 రోజుల పాటు- ప్రయాగ్ రాజ్‌లో మహాకు ంభమేళ నిర్వహించారు. ఈ మహాకుం భమేళలో పవిత్ర స్నానమాచరించేందుకు దేశవిదేశాల నుంచి కోట్లాది మంది ప్రయాగ్ రాజ్ చేరుకున్నారు. అలా దాదాపు 60 కోట్ల మందికి పైగా భక్తులు గంగానదిలో పవిత్ర స్నానమాచరించారు.


## ట్రయిల్ కోర్టుల తీరుపై సుప్రీం అసహనం



**న్యూఢిల్లీ,మార్చి18:** ట్రయిల్ కోర్టుల తీరుపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తంచేసింది. చాలా సాధారణ కేసుల్లో దర్యాప్తు పూర్తం యినప్పటికీ బెయిల్ పిటిషన్లను తిరస్కరిం చడాన్ని అత్యున్నత న్యాయస్థానం తప్పు బట్టింది. ప్రజాస్వామ్య దేశం పోలీసుల రాజ్యంలా పని చేయకూడదని హితవు పలికింది. ఒక చిన్న కేసులో బెయిల్ కోసం దాఖలైన పిటిషన్ విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. ఒక ప్రజాస్వామ్య దేశం పోలీసుల రాజ్యంలా పని చేయకూడదు. ఇక్కడ నిజాలతో సంబంధం లేకుండా చట్టం అమలుచేసే సంస్థలు కొందరు వ్యక్తులను నిర్బంధించేందుకు ఏకపక్ష ధోరణితో వ్యవహరిస్తారు. అలా చేయడం ఆమోదయోగ్యం కాదు. రెండు దశాబ్దాల క్రితం.. చిన్న కేసుల్లో బెయిల్ పిటిషన్లు హైకోర్టు, సుప్రీంకోర్టులకు చాలా అరుదుగా వచ్చేవి. ట్రయిల్ కోర్టు స్థాయిలో పరిష్కారం కావాల్సిన కేసులకు సంబంధించి బెయిల్ పిటిషన్ల విషయంలో అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇవ్వడమనేది దిగ్భ్రాంతి కలిగిస్తోంది. అనవసరంగా వ్యవస్థపై భారం పడుతోందని జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఒక చిన్న కేసులో రెండేళ్లకు పైగా కస్టడీలో ఉన్న నిందితుడికి బెంచ్ బెయిల్ మంజూరుచేసింది. దర్యాప్తు పూర్తయి ఛార్జిషీట్ దాఖలు చేసినప్పటికీ నిందితుడి బెయిల్ పిటిషన్‌ను ట్రయల్ కోర్టు, గుజరాత్ హైకోర్టు తిరస్కరించాయి. మేజిస్ట్రేట్లు విచారించగలిగే కేసుల్లో బెయిల్ విషయాలను సుప్రీంకోర్టు ముందుకుతీసుకురావడం దురదృష్టకరమని అభయ్ ఎస్ ఓకా అసహనం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ, వివాదాస్పద భూముల వివరాల డిస్‌ప్లే

# హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు




**హైదరాబాద్,మార్చి18:** తెలంగాణ వ్యాప్త ంగా ఉన్న వివాదాస్పద భూములు, ప్రభుత్వ భూముల గురించి తెలిసేలా సంబంధిత కార్యాలయాల్లో వివరాలు తెలిపేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలంటూ దాఖలైన పిల్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. విశ్రాంత ఉద్యోగి చంద్రసేనారెడ్డి దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. చట్టప్రకారం ప్రభుత్వ భూములు, వివాదాస్పద భూములను రెవెన్యూ కార్యాలయాలతో పాటు-, స్థానిక సంస్థల కార్యాలయాల్లోనూ ప్రచురించి అందరికీ కనిపించేలా ఏర్పాటు- చేయాలని చంద్రసేనారెడ్డి కోర్టును కోరారు. దీనివల్ల అమాయకులు వివాదాస్పద భూములు, భవనాలను కొనుగోలు చేయకుండా జాగ్రత్త పడతారని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదించారు. వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం.. రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శికి నోటీసులు జారీ చేస్తూ విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది.

# ఓటరు కార్డుతో ఆధార్ అనుసంధానం




**న్యూఢిల్లీ,మార్చి18:** ఓటరు జాబితాల తయారీలో అక్రమాలు జరిగాయంటూ విపక్షాలు తీవ్రస్థాయితో విమర్శిస్తున్న వేళ కేంద్ర ఎన్నికల సంఘం కీలక సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా ఆధార్‌తో ఓటరు కార్డు అనుసంధానంపై కీలక ప్రక టన చేసింది. ఆర్టికల్ 326, ప్రజా ప్రాతినిధ్య చట్టం-1950, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకే ఈ అనుసంధాన ప్రక్రియ చేపట్టనున్నట్లు- తెలిపింది. ఇందుకోసం యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ- ఆఫ్ ఇండియా, ఈసీ సాంకేతిక నిపుణుల మధ్య త్వరలోనే చర్చలు ప్రారంభం అవుతాయని ఓ ప్రకటనలో పేర్కొంది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, కమిషనర్లు సుఖ్‌బిర్ సింగ్ సందు, వివేక్ జోషీలు మంగళవారం కేంద్ర హోంశాఖ కార్యదర్శి, లెజిస్లేచర్ కార్యదర్శి, ఎలక్ట్రానిక్స్, ఐటీ- శాఖ కార్యదర్శి, యూఐడీఏఐ సీఈవోతో పాటు- ఈసీ సాంకేతిక నిపుణులతో సమావేశమై చర్చించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 326 ప్రకారం.. భారతీయ పౌరులకు మాత్రమే ఓటు- హక్కు ఉంటు-ంది. అయితే, ఆధార్ కేవలం వ్యక్తి గుర్తింపును మాత్రమే నిర్ధారించగలిగే పత్రం. అందువల్ల ఓటర్ల గుర్తింపు కార్డు (ఊఒఈ)ని ఆధార్‌తో అనుసంధానించడం రాజ్యాంగం లోని ఆర్టికల్ 326, ప్రజాప్రాతినిధ్య చట్టం-1950లోని సెక్షన్లు 23(4), 23(5), 23(6) నిబంధనలు, 2023లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు అనుగుణంగా చేయాలని ఈ భేటీ-లో నిర్ణయించారు. ఇందులో భాగంగా యూఐడీఏ, ఈసీ -టె-క్నికల్ నిపుణుల మధ్య చర్చలు త్వరలోనే ప్రారంభం కానున్నాయని కేంద్ర ఎన్నికల సంఘం పేర్కొంది.

# ఎం.ఎల్. హెచ్.పి. లకు ఉద్యోగ భద్రత కల్పించి, 44 వేల వేతనం వెంటనే ప్రభుత్వం ఇవ్వాలి..

**ఏఐటీయూసీ లో చేరిన ఎం.ఎల్. హెచ్.పి. ఉద్యోగులు..**
**ఎన్. హెచ్. ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా**



**మన ప్రజా ప్రతినిధి/ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**నేషనల్ హెల్త్ మిషన్ లో గత మూడు సంవత్సరాల నుండి ప్రైమరీ హెల్త్ సెంటర్ స్థాయిలో ప్రజా నీకానికి వైద్య సేవలు అందిస్తున్న మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ (ఎం.ఎల్. హెచ్.పి. )లకు రూ. 44 వేల వేతనం తోపాటు ఉద్యోగ భద్రతను కల్పించాలని నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షులు సి.హెచ్ రాజారెడ్డి పాల్గొని మాట్లాడారు. సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం ఉద్యోగులందరికీ సమాన పని సమాన వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. మంగళ వారం రోజున మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్ జనగాం జిల్లా స్థాయి సమావేశం గబ్బేట గోపాలరెడ్డి భవన్ లో జ్యోతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రామ రాజేష్ ఖన్నా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కనీస వేతన చట్టం ప్రకారం జీతాలు అమలు చేయకుండా అతి తక్కువ జీతాలతో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. డ్యూటీ చార్ట్ ప్రకారం విధులు చేయించకుండా అనేక రకాల క్రింది స్థాయి పనులను వారిపై రుద్దుతూ పని భారాన్ని పెంచటం అన్యాయమని ఆయన తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. బి.ఎస్సీ. నర్సింగ్, జనరల్ నర్సింగ్ , విద్యార్హతతో, డిస్ట్రిక్ సెలక్షన్ కమిటీ ద్వారా ఎన్నిక చేయబడిన ఎం. ఎల్ హెచ్. పి ఉద్యోగులకు కనీస వేతనం రూ.44 వేలు ఇవ్వవలసి ఉండగా కేవలం 29 వేల 900 జీతం మాత్రమే చెల్లిస్తూ అధిక పని భారాన్ని వారిపై మోపుతూ అన్ని స్థాయిలో పనులు వారితో చేయించుకోవడం అన్యాయ మన్నారు. ఉద్యోగులకు న్యాయం జరిగే వరకూ ఎఐటియూసి అండగా ఉండి పోరాటం నిర్వహిస్తుందని తెలియజేశారు. ఇతర రాష్ట్రాల లో ఇస్తున్న మాదిరి మన రాష్ట్రంలో కూడా ఎన్ హెచ్ ఎం లో పనిచేస్తున్న ఉద్యోగులకు 5 శాతం పర్ఫార్మెన్స్ బేసిడ్ ఇన్సెంటివ్స్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశం అనంతరం జిల్లా నూతన కమిటీని ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా కేతవత్ మహేష్ నాయక్, ఉపాధ్యక్షులుగా పులి లావణ్య, ఉపాధ్యక్షులుగా బొల్లం జెస్సికా,ప్రధాన కార్యదర్శి కీర్తన మరియు ప్రవళిక సహాయ కార్యదర్శి గా ప్రశాంత్ కోశాధికారిగా శిరీష మమత ముఖ్య సలహాదారులుగా గంగర బోయిన జ్యోతి, వర్కింగ్ ప్రెసిడెంట్ పి. లిఖిత రాణి మరియు తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ జనగాం జిల్లా అధ్యక్షు రాలు గంగర బోయిన జ్యోతి, ప్రధాన కార్యదర్శి ఏ. గణేష్, ఎమ్. ఎల్. హెచ్. పి.లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర దొంగ అరెస్ట్..





**మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:** 90 చోరీ కేసుల్లో నిందుతుడు తిరువీదుల సురేందర్.35 సం,,సాంకేతిక పరిజ్ఞానం కలిగిన నిందుతుడు ఆఫ్లైన్ గూగుల్ మ్యాప్ మార్కింగ్ ద్వారా చోరీలు..2024 సం నవంబర్ 25 న రాజమండ్రి జైలు నుండి బెయిల్ వచ్చిన మూడు నెలలలోనే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రంలోని ఏడు జిల్లాలో 43 దొంగతనాలు.45 లక్షల విలువ చేసే 461 గ్రాముల బంగారం, 424 గ్రాముల వెండి ఆభరణాలుచోరీ.. దొంగిలించిన చోరీ సొత్తు శ్మశానవాటికలో పాతిపెట్టిన నిందుతుడు..ఇటీవల సత్తుపల్లి బస్టాండు లో కానిస్టేబుల్ నరేష్ పై కత్తితో దాడిచేసి పారిపోయిన నిందుతుడు.సత్తుపల్లి పోలీస్ స్టేషన్ లో మీడియా సమావేశం వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్..

# డైరెక్టర్ స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇవి నర్సింహ రెడ్డి ఐఏఎస్ ని కలిసిన

**ఎమ్మెల్యే ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ ఉప్పల్ :**ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని రామంత పూర్ ప్రగతి నగర్ గల మండల ప్రజా పరిషత్ స్కూల్ ఇంద్ర నగర్ లో అదనపు తరగతి గదులు ప్రహరీ గోడ నిర్మాణం కోసం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇవి నర్సింహా రెడ్డి ని తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతపత్రం సమర్పించారు. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల గల ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని నర్సింహా రెడ్డి ఎమ్మెల్యే కి తెలియజేశారు.

# రాయలసీమ మాలల సింగర్జన సభను జయప్రదం చేయండి:పులి శ్రీకాంత్



**ప్రజా ప్రతినిధి శ్రీకాళహస్తి నియోజకవర్గం:**శ్రీకాళహస్తి.. ఎస్సీ వర్కరణ,క్రిమిలేయర్ ను వ్యతిరేకిస్తూ ఈనెల 23న జరిగే రాయలసీమ మాలల సింహ గర్జన సభను జయప్రదం చేయాలని జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తూ మాలంతా ఏకమై మన భావితరాల జీవితాలు దృష్టిలో ఉంచుకుని వర్గీకరణను తిప్పి కొట్టే విధంగా డిల్లి పెద్దలకు మన గలం వినిపించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం హలో మాల చలో తిరుపతి రాయలసీమ మాలల సింహ గర్జన పోస్టర్ను పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాల పెద్దలతో ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణలో దళిత సీనియర్ నాయకులు నారాయణ బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగి నాగరాజు,పోతల చంద్ర, రోడ్డు గోపి,పసల బాలాజీ, పెరిమిడి రఘు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట 19మార్చ్:** మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో ఒకటోవాడు ఎస్సీ కాలని లింగమయ్య వద్ద 5 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించినలి చేగుంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ జనరల్ సెక్రెటరీ మోజామీల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్ సీనియర్ నాయకులు అయిత పరంజ్యోతి సేవాదళ్ నాయకులు పుర్ర ఆగం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్, కర్నే బాబు,కర్నే రాములు, సిరిగోజి రమేష్, సిరిగోజి రవి, కర్న నర్సింలు, కాలనీవాసులుపాల్గొన్నారు

# కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

**హామీలను అమలు పరచాలని డిమాండ్ చేసిన బిఎంఎస్ నాయకులు**




**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్:** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ వట్టి మాటలే నా అంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించారు బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కలాల్ శ్రీనివాస్. కార్మికుల జీవితాలను గాలికి వదిలేసి ఇచ్చిన హామీలను మర్చిపోయి కాలయాపన చేస్తున్నా ఈ ప్రభుత్వం అంటూ బిఎంఎస్ నాయకులు మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వము అందిస్తున్న ఆసరా పెన్షన్ రూ .4000/- లుగా, కేంద్ర ప్రభుత్వం ఈపీఎఫ్ కార్మికులకు అందజేస్తున్న పెన్షన్ రూ .5000/- వరకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా మంగళవారం రోజు బీడీ కార్మికులతో కలిసి సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించిన అనంతరం బీడీ కార్మిక సంఘ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలువేరి కిష్టయ్య తో కలిసి కలాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో జీవనం సాగిస్తున్న బీడీ కార్మికులకు ఎన్నికల ముందు ఈ ప్రభుత్వాలు ఇచ్చిన హామీల ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ పెంచి ఇవ్వాలని కోరుతూ, లేని పక్షం లో కార్మికుల కోసం ఎంతటి పోరాటం చేయడానికైనా సిద్ధంగా ఉన్నామని కలాల్ శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీడీ కార్మిక సంఘ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

# సురక్షిత గ్రామం పై అవగాహన సదస్సు

**మాజీ మేయర్ మేకల కావ్య**





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్ :**జవహర్ నగర్ నాగారం లోగో ఇండియా ట్రస్ట్ వారు సురక్షిత గ్రామం అవగాహన సదస్సు నిర్వహించారు ఉచితంగా 250 మంది పిల్లలకు,100 మంది తల్లిదండ్రులకు కామిక్ బుక్స్ అందజేశారు మరియు సింక్రోని అనే సాఫ్ట్వేర్ కంపెనీ నుండి సావిత్రి మరియు 30 మంది ఉద్యోగులు పాల్గొని వారి సేవలు అందజేశారు ప్రస్తుతం బాల్యవివాహాలు, బాల కార్మికులు, మానవ అక్రమ రవాణా, ప్రేమ ప్రలోభాలతో మిస్సింగ్ కేసులు, కిడ్నాప్ కేసులు, గంజాయి ఇతర అలవాట్లకు లోనవ్వడం అవయవ దోపిడి, పోక్స్ కేసులు, గృహహింస కేసులు, సైబర్ నేరాలు నమోదవుతున్నాయని తెలిపారు వీటిని నిర్మూలనకు కృషి చేయాలని కోరారు. బాల్యవివాహాలు మానవ అక్రమ రవాణా లేని గ్రామాలే సురక్షిత గ్రామాలన్నారు ఆపత్కాలంలో 100,1098,18004198588 కు ఫిర్యాదు చేయాలని సూచించారు జవహర్ నగర్ మాజీ మేయర్ మేకల కావ్య, మాజీ కార్పొరేటర్ రాజశేఖర్, నాయకులు అబ్రహం ,కిరణ్, రీణ ,నవీన్, తదితరులు కార్యక్రమంలో పాల్గొని పిల్లలకు తల్లిదండ్రులు అందరూ జాగ్రత్తగా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# సాగునీటి కోసం రైతులు రాస్తారోకో



**మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 19:**సాగునీటి కాలువకోసం గజ్వేల్ నుండి చేగుంట కి వచ్చే దారిని చిన్న శివనూర్ గ్రామ రైతులు రాస్తారో చేయడం జరిగింది, సంఘటన స్థలానికి చేరుకున్న చేగుంట ఎస్ ఐ శ్రీ చైతన్య కుమార్ రెడ్డి ,ఎస్ ఐ ఇరిగేషన్ డి ఈ,మాట్లాడి న్యాయం చేస్తా అని చెప్పడంతో రైతులు ధర్నాను విరమింప చేశారు,అనంతరం రైతులు మాట్లాడుతూ రామాయం పేట వెల్ కెనాల్ నుండి మా గ్రామాలకు నీళ్ల ఇవ్వండి, మా గ్రామాల ప్రజలు బతుకుతారు, మేము ఎన్ని సార్లు ఎంపీలకు,ఎమ్మెల్యేలకు,అలాగే అధికారులకు విన్నవించిన ఎవరు పట్టించుకోలేదని అన్నారు, ఇప్పటికైనా జిల్లా మంత్రివర్యులు కొండ సురేఖ, అలాగే దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి దీని పైన వెంటనే స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో చిన్న శివనూర్ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు

# పోస్ట్ ఆఫీస్ తరలింపును ఆపాలని ఎంపీ చామలకు వినతి



**మన ప్రజా ప్రతి నిధి//చేర్యాల:** చేర్యాల మండలంలోని ముస్త్యాల గ్రామంలో ఉన్న సబ్ పోస్ట్ ఆఫీస్ ను ఇతర ప్రాంతానికి తరలించే నిర్ణయాన్ని విరమించాలని కోరుతూ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి ముస్త్యాల గ్రామస్తులతోపాటు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈరి భూమయ్య లు వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ముస్త్యాల సబ్ పోస్ట్ కార్యాలయం సుమారు 50 ఏళ్లుగా చుట్టుపక్కల గ్రామాలకు ఆనేక సేవలందిస్తుందన్నారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు, గీతా, చేనేత వివిధ రకాల ఆసరా పించన్లు అందిస్తున్నారని తెలిపారు దీనిపై స్పందించిన ఎంపీ ఉన్నత అధికారులతో మాట్లాడి తరలిపోకుండా ముస్త్యాల గ్రామంలోనే కొనసాగే విధంగా అధికారులను ఆదేశించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వారికి ముస్త్యాల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# కిట్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ




**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండల పరిధిలోని ఎర్రగట్టు గుట్ట నందు నాగమల్ల రోజా రమణి జ్ఞాపకార్థంగా ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి జాతర సందర్భంగా కిట్స్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగమల్ల సుధీర్ ఆధ్వర్యంలో ఎండ తీవ్రంగా ఉన్నందున జాతర కు వచ్చే భక్తులకు మజ్జిగ పంపిణి కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా అతిథిగా విచ్చేసిన డిస్ట్రిక్ట్ డిప్యూటీ గవర్నర్ పావుశెట్టి శ్రీధర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు పుల్ల దుర్గరామ్ ముఖ్య సలహా దారులు బోడ యుగంధర్, రిటైర్డ్ కానిస్టేబుల్ కీర్తి సూరన్న, తదితరులు పాల్గొన్నారు.

# రామ్మూర్తి నాయుడు జయంతి వేడుకలు ఘనంగా







**ప్రజా ప్రతినిధి తిరుపతి జిల్లా..**ఈ వేడుకలకు నారా ఇందిరమ్మ ,నారా రోహిత్ ,నారా గిరీష్ తో పాటుగా హాజరైన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి ఈ సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని నారా రామ్మూర్తి నాయుడు కుటుంబ సభ్యులతో కలిసి పరిశీలించిన పులివర్తి సుధా రెడ్డి రక్తదానం చేసిన వారికి ధ్రువపత్రాలతో పాటుగా పండ్లను పంపిణీ చేసిన నారా కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# స్థానిక ఎన్నికల్లో భాజాపా జయభేరి తథ్యం.. పోకల



**మనప్రజాప్రతి నిధి//గరిడేపల్లి :** ఖాన్ – గ్రేస్ ప్రభుత్వం స్థానిక ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన భాజాపా విజయభేరి తద్యమని పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ టెలికాం బోర్డు మెంబర్ పోకల వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6 వాగ్దానాలు...424 మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన దుష్ట ఖాన్ – గ్రేస్ ప్రభుత్వం నయవంచన పాలనకు తెరతీసిందన్నారు.హామీల అమలులో నాటి మాయల మరాఠీ పాలనను మైమరిపిస్తుందన్నారు. సన్న వడ్లకు బోగస్ పేరుతో రైతులను నట్టేట ముంచిన ఈ ప్రభుత్వానికి రాబోయే ఎలక్షన్‌లో కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమైందన్నారు. నరేంద్ర మోడీ సారాధ్యంలోని భాజాపా ప్రభుత్వం పల్లె పల్లె నా పరిడవింప చేస్తున్న అభివృద్ధికి దాసోహం అంటున్న జనాలు నీరాజనాలు పలుకుతూ స్థానిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టడానికి సంసిద్ధంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అనంత గురువయ్య, జిల్లా నాయకులు మలికంటి శ్రీనివాస్ లు ఉన్నారు.

# కొమురవెల్లి పట్టణ కేంద్రంలో రైతుల కోసం బిఆర్ఎస్ పార్టీ ధర్నా





**మనప్రజాప్రతినిధి//కొమరవెల్లి:**కొమరవెల్లి మండలంలో ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి సూచన మేరకు కొమురవెల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కొమరవెల్లి మండలంలో ఎండిపోతున్న వరి పొలాల రైతుల పక్షాన తపస్ పల్లి రిజర్వాయర్ లోనికి నీటిని విడుదల చేసి కాలువల ద్వారా రైతులకు నీరు అందించాలని మండల కేంద్రంలో రైతుల పక్షాన ధర్నా చేయడం జరిగింది. తపాస్ పల్లి రిజర్వాయర్ లోనికి నీటిని విడుదల చేయాలని తహసిల్దార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది తపాస్ పల్లి రిజర్వాయర్లోనికి వెంటనే నీటిని విడుదల చేయాలని లేని పక్షంలో రైతుల పక్షాన బి ఆర్.ఎస్ పార్టీ అండగా నిలబడి రైతులకు నీళ్లు ఇచ్చే అంత వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై కొమురవెల్లి మండల బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులతోపాటు రైతులు కూడా పాల్గొనడం జరిగినది

# నూతన ఎస్పీని కలిసిన డైరక్టర్ మరియు మోటివేషన్ స్పీకర్ ప్రకాష్



**మనప్రజాప్రతినిధి//జహీరాబాద్:**సంగారెడ్డి జిల్లా కి నూతనంగా వచ్చిన ఎస్పీ పరితోష్ పంకజ్ గారిని రితిన్స్ అకాడమీ కోచింగ్ సెంటర్ స్టడీ హాల్ డైరక్టర్ మరియు మోటివేషన్ స్పీకర్ ప్రకాష్ మరియు ప్రకాష్ మిత్ర బృందం అందరూ మర్యాదపూర్వకంగా బొక్కే మరియు శాలువాతో కలిసి సన్మానించడం జరిగింది.ద
దీక్ష సాక్షి సీఈఓ రత్నం, ఎల్ ఐ సి బాబు, స్పీకర్ పండరి,రాజు, కృపాకర్ పాల్గొన్నారు.

# తిరుమలగిరి ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లు




**మనప్రజాప్రతినిధి//తుంగతుర్తి:** తేదీ 17 4 2025 మంగళవారం తిరుమలగిరి నూతన ఎస్సైగా సిహెచ్ వెంకటేశ్వర్లు సోమవారం నాడు బాధ్యతలు చేపట్టారు గత కొన్ని రోజులుగా ఇన్చార్జి పాలన కొనసాగింది కాగా నేడు సాధారణ బదిలిలో భాగంగా నల్గొండ విఆర్ నుండి సిహెచ్ వెంకటేశ్వర్లు తిరుమలగిరి కి బదిలీపై వచ్చారు కాగా పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో ట్రాఫిక్ సమస్యతో పాటు మండలంలో వివిధ గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తానన్నారు అలాగే నాటుసారా గంజాయి నల్ల బెల్లం పట్టిక ఇసుక అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపడంతో పాటు ప్రజలు యువజన సంఘాల నాయకులు మహిళా సంఘాలు ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు తమకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు

# గురుకుల పాఠశాలల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సంవత్సరం ఆదాయం రూ 1,50.000**
**పట్టణ ప్రాంత విద్యార్థులకు రూ 2,00,000 ఆదయ పరిమితి మీంచకూడదని తెలిపారు**
**డిసిఓ మహాదేవుని శివప్రసాద్**



**మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్:**సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే బాలుర , బాలికల గురుకుల పాఠశాలల్లో 2025/26వ విద్యా సంవత్సరానికి గాను ఏర్పడ్డ బ్యాక్ లాగ్ సీట్ల భర్తీ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సిద్దిపేట జిల్లా డిసిఓ మహదేవుని శివప్రసాద్ కోరారు. 6, 7,8,9వ తరగతుల్లో చేరాలనుకునే బాల,బాలికలు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. మంగళవారం కొండపాక మండల కేంద్రంలోని మెదక్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అర్హులైన విద్యార్థులు ఈ నెల 31వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ నెల 20న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సంవత్సర ఆదాయం రూ .1,50,000/–లుగా, పట్టణ ప్రాంత విద్యార్థులకు రూ .2,00,000/–లు ఆదాయ పరిమితి మించకూడదని తెలిపారు. దరఖాస్తు చేసుకునే సమయంలో ప్రతి విద్యార్థి బోనోఫైడ్, ఆధార్ కార్డు, ఆదాయ ధ్రువీకారణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం తో పాటు ఫోన్ నెంబర్, ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటో కచ్చితంగా ఉండాలన్నారు. ఆరో తరగతిలో ప్రవేశానికి ఆగస్టు 31వ తారీకు వరకు పది సంవత్సరాలు నిండి 12 సంవత్సరాల వయస్సు మించకుండా ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రెండు సంవత్సరాల వయస్సు మినహాయింపు ఉంటుందన్నారు. హెచ్టిటిపిఎస్ ఎంజెపిటిబిసిడబ్ల్యు ఆర్. తెలంగాణ. గవర్న. ఇన్ వెబ్సైట్ ను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు . దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఏప్రిల్ 15 నుండి హాల్టికెట్ డౌన్లోడ్ చేసుకోవాలని డిసిఓ మహాదేవుని శివప్రసాద్ తెలిపారు.

# ఘనంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్శికోత్సవం







**మనప్రజాప్రతినిధి//తుంగతుర్తి:**పాఠశాల 67 వ వార్షికోత్సవం సందర్భంగా పాఠశాల యొక్క ప్రారంభం, ప్రస్థానాలను, గురించి సంక్షిప్తంగా చెప్పుకోవడం ఈ సందర్భంగా ఉంటుంది. ఆధారాలను బట్టి ఈ పాఠశాల 1937 సం11లో ఉర్దూమీడి యంలో ప్రారంభించబడి కాలక్రమేణం తెలుగు మీడియం పాఠశాలగా స్థిర పడింది 1958 సం.ఎము నుండి ఒక్కో తరగతి అప్ గ్రేడ్ చేయబడుతూ, ఎచ్ ఎస్ కో ఏర్పాటు చేయడం జరిగింది ఆతర్వాత ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి 10o2లో భాగంగా ఎస్సీసి గా మార్చారు. 1969 సం11 నుండి ఎసెసి గా ప్రారంభమైంది. భౌగలికంగా ఈ పాఠశాల సర్వేనెం : 386 లో, 5, 760 – చ మిమీ ల విస్తీర్ణంలో ఉంది. "ఇంతింతై, వటుడింతై అంద చందంగా, దినదిన ప్రవర్ధమానమగుచూ, అధునాతనమైన వసతులు, సౌకర్యాలతో, ఒకే గదుల ఎకారభవనం, ఆడిటోరి యం, విశాలమైన క్రీడామైదానం, లాంజ్ లైబ్రరి, మినరల్ వాటర్ ప్లాంట్, పచ్చని చెట్ల మధ్య అన్ని రకాల పరియాలతో అలలాడుతుంది. ఆంగ్ల మధ్యమంలో కంప్యూటర్ సాంకేతిక పరిజ్ఞానంతో ఎల్ ఈ డి మీరంపై అనుతరజ్ఞులు, అంకితభావం గల ఉపాధ్యాయులతో బోధన జరుగుతుంది. ఈ విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, సెట్స్, స్టడీ మెటీరియలు యూనిఫాం, మధ్యాహ్నభోజనం,అందిస్తూ, ఉన్నంత విద్యా ప్రగతిని సాధిస్తూ, ఉత్తమ ఫలితాలతో ముందుకు సాగుతోన్న పాఠశాల ప్రధానో పాధ్యాయులు చోరవ తీసుకొని వార్షికోత్సవం ఘనంగా నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సినీగేయ రచయిత అభినయ శ్రీనివాస్ హాజరై విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి లక్ష్యసాధన చేయాలని అన్నారు.మండల విద్యాధికారి ఐ. శాంతయ్య విద్యార్థులు బాగా కష్టపడి చదివి ఉన్నత శిఖరాల అధిరోహిం చాలని దీవించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజ మోహన్ రావు మాట్లాడుతూ విద్యార్థులు బాగా కష్టపడి చదివి పరీక్షలు మంచిగా రాయాలని ఆశీర్వదించారు. సందర్భంగా తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ ఏల్ ఎల్సోజు చామంతి నరేష్ స్కూల్ అభివృద్ధికి గాను పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని విరాళంగా అందజేశారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడు తూ పాఠశాల అభివృద్ధికి గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రజలందరూ తమవంతుగా కృషి చేయాలని అన్నారు విద్యార్థుల అభివృద్ధితో పాటు వారు ఉన్నత చదువులలో అత్యధిక మార్కులు సాధిం చేందుకు ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రు లు సహాయ సహకారాలు అందించాలని కోరారు విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలకు పేరు తీసుకురావడానికి కష్టపడి చదివి త్వరలో జరగ నున్న పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించి తిరుమలగిరి ఉన్నత పాఠశాలను జిల్లా స్థాయిలోనే గుర్తింపు తీసుకురావాలని కోరారు

# రైతుల పోలాలు ఎండుతున్న పరిస్థితి

**నాట్లు వేసిన నీళ్ళు అందక కన్నీళ్లు పెడుతున్న రైతులు**
**బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఎన్ వై యాదవ్**






**మనప్రజాప్రతినిధి//అక్బర్ పేట భూంపల్లి:**అక్బర్ పేట భూంపల్లి. మండలం లోని కూడవెల్లి వాగులోకి మల్లన్న సాగర్ ద్వారా నిటిని విడుదల చేసినా వాగు పరివాక రైతులు మాత్రమే లబ్ది చెందుతున్నారె తప్ప మండల పరిదిలోని మోతే గ్రామంలోని మిగతా రైతులు మాత్రం చెరువులను నింపేది ఎప్పుడో అని ఎదురు చూసే పరిస్థితి నేలకోందని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కన్నీళ్లు తుడిచెది ఎప్పుడో చెరువులు నింపేది ఎనాడో అని రైతులు ఎదురు చూసే పరిస్థితి నెలకోందన్నారు.గ్రామ రైతుల పక్షాన బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఎన్ వై యాదవ్ అన్నారు.మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ... నీటిని విడుదల చెసినా వాగుప్రక్కల బోరు బావిలు ఎక్కువై ప్రక్కన గల రైతులకు మాత్రమే లబ్ది చెకూరుతుందని. గ్రామంలో మిగతా రైతుల పరిస్థితి పక్కనే నీరు ఉన్నా. అన్ని ఉన్నా ఆంగట్లో శని అన్న చందంగా వారి పరిస్థితి నెలకోందన్నారు.పక్కనే నీరు ఉన్నా పోలాలు ఎండి పోతున్నాయన్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారని. రైతులతో కలసి రోడ్లు ఎక్కి రైతుల పక్షాన దర్నాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్రలోంచి లెచి కాలువల ద్వారా చెరువులు నింపి రైతుల పోలాలను ఎండిపోకుండా చూడాలని డిమాండ్ చేశారు .గ్రామం లోని చెరువులు నింపినట్లయితే చెరువులలో నీరు రిచార్జ్ లాగా బోరు బావిలలొ నీరు ఎక్కువగా వచ్చి రైతుల పంట పోలాలకు సహకరిస్తాయన్నారు.కూడవెల్లీ వాగు పరివాహక ప్రాంతాల్లోని గ్రామాల్లో వేల ఎకరాల భూమిని రైతులు సాగు చేస్తున్నా రని,మల్లన్నసాగర్ ద్వారా కాలువలు తీసి గ్రామాలలోని చెరువు లు కూడా నింపి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**మన ప్రజా ప్రతినిధి/ ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**సోమవారం జిల్లా కలెక్టరేట్ లో జిల్లా స్థాయిలో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన పురోగతిపై అదనపు కలెక్టర్ సంధ్యా రాణి,సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించి సమర్ధ వంతం గా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 41422 దరఖాస్తులు రాగా అందులో 14,899 క్రమబద్ధీకరణకు మంజూ రు చేయడం జరిగిందని,ఫీజు చెల్లించిన665 మందికి క్రమబద్దీక రణ పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. ఎల్ ఆర్ ఎస్ కొరకు 26 ఆగస్టు 2020 కు ముందు దరకాస్టు చేసుకొన్న వారు ప్రభుత్వం కల్పించిన సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మార్చి 31 లోగా 25 శాతం రిబెట్‌తో ఫీజులు చెల్లించే లా ప్రోత్సహించాలని అన్నారు. అవసరమైన చోట అదనపు లాగిన్ ద్వారా అధికారులు సమన్వయంతో ఎల్ ఆర్ ఎస్ దరఖా స్తుల పరిశీలన త్వరిత గతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశిం చారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో రామ్ రెడ్డి, డిపిఓ కల్పన, నర్సంపేట వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్లు పట్టణ ప్రణాళిక, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పియంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

**నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):**నేరేడుచర్ల మండల కేంద్రంలోని పియంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనేరేడుచర్ల నందు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు అధ్యక్షతన పాఠశాల వార్షికోత్సవ వేడుకలుఘనంగా నిర్వహించారు.ఇట్టి వేడుకలకు ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చులకూరి ప్రకాష్,మాజీ కౌన్సిలర్లు కొణతం చిన వెంకట్ రెడ్డి,రణపంగ నాగయ్య,టౌన్ ఎస్సై రవీంద్ర నాయక్,యంపిడిఓ శ్యామ్ సుందర్ రెడ్డి,మండల విద్యాధికారి పి.సత్యనారాయణరెడ్డిలు పాల్గొని మాట్లాడుతూ, పాఠశాల వార్షికోత్సవ వేడుకలను ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు ఆనందోత్సాహాలతో జరపడం అభినంద నీయమన్నారు సమగ్ర విద్య యొక్క ప్రాముఖ్యతను మరియు భవిష్యత్తు నాయకులను రూపొందించడంలో పాఠశాల ల పాత్ర ఎంతో గోప్పదన్నారు. విద్యార్థులను ముగ్ధులను చేసే, సాంస్కృతిక,నాటక నృత్యాలు ,బుర్ర కథ కళాకారులు దొంతగాని వెంకటేశ్వర్లు, పి సైదులు, ఎస్ కృష్ణయ్యల బుర్రకథ ప్రదర్శన పిల్లలను,ఆహుతులను తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకు






న్నాయి.ప్రతి ప్రదర్శన వెనుక విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల కృషి ప్రతిబింబిస్తుందని, హాజరైన ప్రతి ఒక్కరిపై చెరగని ముద్ర వేసిందని అన్నారు.వార్షికోత్సవం గడిచిన సంవత్సరంలో సాధించిన విజయాలను వేడుకగా జరుపుకోవ డమే కాకుండా భవిష్యత్తులో మరిన్ని గొప్ప విజయాలకు వేదికగా నిలిచింద న్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి వీరబాబు, యం సైదులు, రషీద్ ఖాన్, ఎం జానకి రాములు, ఆర్ శౌరి, కే వెంకటేశ్వరరావు, ఏ అన్నపూర్ణ, ఎన్ నరసింహారావు, ఎం మాధవి, ఎం నాగమణి, ఎస్ డి అర్జున్, ఎన్ వెంకటేశ్వర్లు, ఎం భానుమతి, వై జానయ్య, కే వెంకటరెడ్డి, బి బికోజీ, యం యాదగిరి,ఈ.రామ్మూర్తి,ఎం బాలు, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసరావు నగేష్, లాలు సాహెబ్, విజయలక్ష్మి బి, సరస్వతి, వెంకటేశ్వర్లు మరియు పూర్వ విద్యార్థులు కొదమగుండ్ల నగేష్ సాయి, చక్రవర్తి,విద్యార్థిని,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి



హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**సమాజంలో ఆపదలో ఉన్న వారికి దాతలు రక్తదానం చేసి ప్రాణ దాతలుగా నిలవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఖజానా శాఖ కార్యాలయ ప్రాంగణం వద్ద తలసేమియా బాధితుల కోసం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య రక్తదానం చేసి ఉద్యోగులకు, దాతలకు స్ఫూర్తిగా నిలిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తలసేమియా బాధితుల కోసం మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ఆ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన అధికారులకు కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. రక్త దాతలకు కలెక్టర్ చేతుల మీదుగా ధ్రువ పత్రాలను అంద జేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా ఖజానా శాఖ అధికారి ఆకవరం శ్రీనివాస్ కుమార్, డిఆర్డిఓ మేన శ్రీను, బీసీ సంక్షేమ శాఖ అధికారి రామ్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వర్గీకరణే లక్ష్యం...ఎట్టి పరిస్థితుల్లోను మడమతిప్పం

## ఎమ్మార్పీఎస్ దీక్ష శిబిరాన్ని ప్రారంభించిన బీసీ నేత ధనుంజయ నాయుడు

**నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):**ఎస్సీల ఏ,బి,సి,డి వర్గీకరణే లక్ష్యంగా ముందుకు సాగాలని అందుకు ఎంఆర్పిఎస్ వారు చేస్తున్న దీక్షకు బీసీ హక్కుల సాధన సమితి సంపూర్ణంగా అండగా నిలబడుతుందని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు స్పష్టం చేశారు మంగళవారం నాడు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో జరుగుతున్న ఎమ్మార్పీఎస్ దీక్ష శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.... గత మూడు దశాబ్దాలుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరుగుతున్న మహత్తర పోరాటం విజయాల అంచుకు చేరిందని ఈరోజు శాసనసభలో చర్చ జరుగుతుందని రాబోయే కొద్ది రోజుల్లో బిల్లుకు ఆమోదముద్ర వేసి కేంద్రానికి పంపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అటు బీసీల 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఇటు ఎంఆర్పిఎస్ ఎ,బి,సి,డి, బిల్లు ఒకే సమావేశంలో ఆమోద ముద్ర పడటం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల విజయంగా భావిస్తున్నామని ఆయన ఆనందం వెలిబుచ్చారు. గత ఎనిమిది దశాబ్దాలుగా మాదిగలు వివక్షతకు అణచివేతకు గురవుతున్నా




రని, విసిగి వేసారిన మాదిగలు ఉద్యమ బాట పట్టి విజయం సాధించారని, ఎమ్మార్పీఎస్ సాధించే విజయాలను అన్ని ఉధ్యమపార్టీలు గమనంలోకి తీసుకొని మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగి పోరాటం చేయాలని ఆయన సూచించారు. దీక్షా శిబిరంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఇంజమూరి మల్లయ్య ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్ మాదిగ జిల్లా ప్రధాన కార్యదర్శి యడవల్లి చంద్రయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వడ్లమూడి ఉపేందర్ మాదిగ, యల్ నాగార్జున నేరేడుచర్ల పట్టణ అధ్యక్షులు ఇంజమూరి పున్నయ్య మాదిగ పట్టణ ఉపాధ్యక్షుడు వెంకన్న మాదిగ సీనియర్ నాయకులు ఆవిరెళ్ళ గురవయ్య ప్రభాకర్ పాల్వాయి సుదర్శన్ పవన్ సందీప్ నవీన్ పాల్వాయి ఉదయ్ పాల్గొన్నారు

# బ్లడ్ క్యాన్సర్ ప్రాణాంతకమా?..ప్రారంభ సంకేతాలు,లక్షణాలు ఇవే!

బ్లడ్ క్యాన్సర్ ఒక ప్రాణాంతక వ్యాధి. ఇది రక్తం , ఎముక మజ్జలో ప్రారంభమవుతుంది.ఇది శరీరంలోని ముఖ్యమైన భాగాలను ప్రభావితం చేస్తుంది.బడ్ల్ క్యాన్సర్ వచ్చినప్పుడు, ఎముక మజ్జ అసారధారమైన తెల్ల రక్త కణాలను అధికంగా ఉత్పత్తి చేస్తుంది. ఈ కణాలు సాధారణ రక్తకణాల పనితీరును అడ్డుకుంటాయి.దీని వల్ల శరీరం అనేక సమస్యలను ఎదుర్కొంటుంది. బ్లడ్ క్యాన్సర్ ప్రారంభ దశలోనే గుర్తించడం చాలా ముఖ్యం. సరైన సమయంలో చికిత్స అందిస్తే ఈ వ్యాధి నుంచి బయటపడే అవకాశం ఉంది.రక్త క్యాన్సర్ వచ్చినప్పుడు, ఎముక మజ్జ అసాధారణమైన తెల్ల రక్త కణాలను అధికంగా ఉత్పత్తి చేస్తుంది. ఈ కణాలు సాధారణ రక్త కణాల పనితీరును అడ్డుకుంటాయి.దీనివల్ల శరీరం అనేక సమస్యలను ఎదుర్కొంటుంది. బ్లడ్ క్యాన్సర్ ప్రారంభ దశలో గుర్తించడం చాలా ముఖ్యం. సరైన సమయంలో చికిత్స అందిస్తే, నయం చేసే అవకాశం ఉంది.

**బ్లడ్ క్యాన్సర్ ప్రారంభ లక్షణాలు:** బ్లడ్ క్యాన్సర్ యొక్క ప్రారంభ లక్షణాలు చాలా సాధారణంగా ఉంటాయి. వీటిని ఇతర సాధారణ ఆరోగ్య సమస్యలుగా పొరబడే అవకాశం ఉంది. అందుకే, ఈ లక్షణాలను తేలికగా తీసుకోకూడదు. కారణం లేకుండా విపరీతమైన అలసట, నీరసం కలగడం బ్లడ్ క్యాన్సర్ యొక్క ముఖ్య లక్షణం. ఇది సాధారణ అలసటలా కాకుండా, రోజువారీ పనులు చేసుకోవడానికి కూడా శక్తి సరిపోనంతగా ఉంటుంది. రోగనిరోధక వ్యవస్థ బలహీనపడటం వల్ల తరచుగా జ్వరం రావడం, ఇన్ఫెక్షన్లు రావడం జరుగుతుంది. మామూలు ఇన్ఫెక్షన్లు కూడా తీవ్రంగా మారవచ్చు. ఎముకలు, కీళ్లలో నొప్పి.. చిన్న గాయాలకే ఎక్కువ రక్తస్రావం అవ్వడం, చర్మంపై



కారణం లేకుండా నీలి రంగు మచ్చలు ఏర్పడటం వంటివి రక్త క్యాన్సర్ సంకేతాలు కావచ్చు.ఎముకలు,కీళ్లలో నొప్పి, ముఖ్యంగా రాత్రి వేళల్లో నొప్పి ఎక్కువ అవ్వడం జరుగుతుంది. లింఫ్ నోడ్స్ వాపు రావడం, గడ్డల్లా కనిపించడం.ఇవి నొప్పి లేకుండా కూడా ఉండవచ్చు. ఆహారపు అలవాట్లు మారకుండానే బరువు తగ్గడం. రాత్రి వేళల్లో విపరీతంగా చెమటలు పట్టడం,దుస్తులు తడిసిపోయేలా ఉండటం. కారణం లేకుండా చర్మంపై దురద, దద్దుర్లు రావడం.ఈ లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం. ఇవి బ్లడ్ క్యాన్సర్ కాకుండా ఇతర సమస్యలవల్ల కూడా రావచ్చు. కానీ,నిర్ధారణ చేసుకోవడం ఉత్తమం.

**బ్లడ్ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు:** వైద్యులు బ్లడ్ క్యాన్సర్ అనుమానించినప్పుడు, కొన్ని నిర్ధారణ పరీక్షలు చేస్తారు. ఈ పరీక్షలు వ్యాధిని ఖచ్చితంగా గుర్తించడానికి సహాయపడతాయి. వాటిల్లో కంప్లీట్ బ్లడ్ కౌంట్. ఇది రక్త కణాల సంఖ్యను, రకాలను తెలుసుకోవడానికి చేసే ప్రాథమిక పరీక్ష. అసాధారణ కణాలు ఉంటే ఈ పరీక్షలో తెలుస్తుంది. పెరిఫెరల్ బ్లడ్ స్మియర్ ఇది రక్త కణాలను మైక్రోస్కోప్‌లో పరీక్షించడం. కణాల ఆకారం, పరిమాణం, అసాధారణతలు తెలుస్తాయి. బోన్ మ్యారో ఆస్పిరేషన్ ,బయాప్సీ: ఇది ఎముక మజ్జ నుండి నమూనాను తీసి పరీక్షించడం. ఇది బ్లడ్ క్యాన్సర్ నిర్ధారణకు చాలా ముఖ్యమైన పరీక్ష. క్యాన్సర్ కణాలు, వాటి రకం తెలుస్తుంది. CT స్కాన్, MRI, PET స్కాన్ వంటి పరీక్షలు శరీరంలోని ఇతర భాగాలకు వ్యాధి వ్యాప్తి చెందిందా అని తెలుసుకోవడానికి చేస్తారు. లింఫ్ నోడ్ బయాప్సీ. దీనిని లింఫ్ నోడ్స్ వాపు ఉంటే, బయాప్సీ చేసి క్యాన్సర్ కణాలు ఉన్నాయో లేదో పరీక్షిస్తారు. వ్యాధి రకాన్ని, దశను బట్టి చికిత్స ప్రణాళికను వైద్యులు నిర్ణయిస్తారు.

**బ్లడ్ క్యాన్సర్ చికిత్స:** బ్లడ్ క్యాన్సర్ చికిత్స వ్యాధి రకం, దశ, రోగి వయస్సు, ఆరోగ్యం వంటి అంశాల మీద ఆధారపడి ఉంటుంది. చికిత్సల్లో కీమోథెరపీ ఒకటి. ఇది క్యాన్సర్ కణాలను చంపడానికి మందులు వాడతారు. ఇది మాత్రలు లేదా ఇంజెక్షన్ల రూపంలో ఉంటుంది. అధిక శక్తి గల కిరణాలను ఉపయోగించి క్యాన్సర్ కణాలను నాశనం చేయడానికి రేడియేషన్ థెరపీని ఉపయోగిస్తారు. స్టెమ్ సెల్ ట్రాన్స్‌ప్లాంటేషన్. ఇది ఆరోగ్యకరమైన స్టెమ్ సెల్స్‌ను రోగి శరీరంలోకి ప్రవేశపెడతారు. దీనిని కీమోథెరపీ, రేడియేషన్ థెరపీ తర్వాత చేస్తారు. టార్గెటెడ్ థెరపీ క్యాన్సర్ కణాల్లోని నిర్దిష్ట లక్ష్యాలను గుర్తించి, వాటిని నాశనం చేసే మందులు వాడతారు. ఇమ్యునోథెరపీశరీర రోగనిరోధక వ్యవస్థను బలోపేతంచేసి, క్యాన్సర్ కణాలతో పోరాడేలా చేస్తారు. చికిత్స తర్వాత, రోగి క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలి. వ్యాధి తిరిగి రాకుండా నిరోధించడానికి, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి వైద్యులు సూచనలు పాటిస్తూ ఉండాలి.

# ప్రశాంత వాతావరణంలో... పరీక్షల నిర్వహణకు సహకరించండి, అపోహలు, అపవాదులకు చోటు ఇవ్వకండి: సత్తుపల్లి ఎంఈఓ రాజేశ్వరరావు



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 18:**మార్చి 21 నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు జరగనున్న పదో తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరగడానికి సహకరించాలని సత్తుపల్లి మండ ల విద్యాశాఖ అధికారి నక్కా రాజేశ్వరరావు కోరారు. పరీక్షల సమయంలో జరిగే పుకార్లు, అసత్య ప్రచారానికి తావు ఇవ్వవద్దని విజ్ఞప్తి చేశారు. పరీక్షా కేంద్రాలలో ఎక్కడ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే సమస్య పరిష్కరిస్తానని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు తెలియజేశారు. పరీక్షలు రాయనున్న విద్యార్థులు వత్తిడికి గురి కాకుండా చూడాలని సూచించారు.సత్తుపల్లి పట్టణంలో 5 పరీక్ష కేంద్రాల్లో 917 మంది, గంగారం పరీక్షా కేంద్రంలో 118 మంది విద్యార్థులు10వ తరగతి పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు.ఈ సంవత్సరం నుంచి మొదటిసారిగా 24 పేజీల బుక్లెట్ (రూల్స్ పేజీలు) ఇవ్వడం జరుగుతుంది. పేజీకి 25 లైన్స్ వరకు ఉంటాయి. ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తారు.మొదటి రోజు గంట ముందుగా, మిగిలిన పరీక్షలకు 30 నిమిషాల ముందుగా పరీక్షా కేంద్రంలోనికి అనుమతిస్తారు.

# హత్య కేసులో ఇద్దరికి జీవిత ఖైదు



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:**పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం వ్యక్తిని గొడ్డలితో దారుణంగా నరికి చంపిన కేసులో ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ సత్తుపల్లి 6 వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎం.శ్రీనివాస్ మంగళవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం పాత కక్షల నేపథ్యంలో 19.2.2023 సం న కల్లూరు మండలం చెన్నూరు గ్రామానికి చెందిన పాటిబండ్ల శ్రీనివాసరావును అదే గ్రామానికి చెందిన అతడి బంధువు పాటిబండ్ల శివ చెన్నూరు – రంగాపురం రోడ్డుపై కత్తితో దారుణంగా నరికి చంపాడని మృతుడి భార్య కృష్ణమ్మ కల్లూరు ఠాణాలో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు ప్రధాననిందితుడు శివతోపాటు అతడి తల్లి రమాదేవి,తండ్రి అర్జునరావు, నూతల పాటి నారాయణరావు,పస్తం రంగారావు మొత్తం ఐదుగురు నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు.కేసు పూర్వపరాలు,సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం ఎ1 శివ, ఎ5 రంగారవులపై నేరం రుజువు కావడంతో పై విధంగా తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ అబ్దుల్ బాషా వాదించగా ఐవోలుగా హనోక్ (సీఐ), రఘు (ఎస్సై), సిడిఓ మల్లికార్జునరావు సహకరించారు. వీరిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

# అమెజాన్‌లో ఉద్యోగాల కోత.. ఆందోళనలో 10 వేల మంది!

ప్రముఖ ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ మరోసారి ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. ఇప్పటికే నవంబర్‌లో 18,000 మందిని తొలగించిన అమెజాన్, తాజాగా మరో 10,000 మంది ఉద్యోగులను ఇంటికి పంపాలని నిర్ణయించింది. ఈ నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా కంప్లీట్ సర్కిల్ సీఐఓ గుర్మీత్ చద్దా సోషల్ మీడియా వేదికగా తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. కార్పొరేట్ జార్గన్ (అర్థం లేని పదజాలం) మరియు కృత్రిమ మేధస్సు పేరుతో ఉద్యోగాల కోతలను ఆయన తీవ్రంగా తప్పుబట్టారు."పీపుల్ ఎక్స్‌పీరియన్స్ హెడ్", "చీఫ్ పీపుల్ ఆఫీసర్" వంటి పదాలతో హెచ్ఆర్ లీడర్‌లను పిలుస్తూ, ఉద్యోగులను "కుటుంబాలు" అని సంబోధించడంపై చద్దా వ్యంగ్యంగా స్పందించారు. ఇలాంటి ఆర్భాటపు పదాలు, ముసుగుల వెనుక అమెజాన్ దాక్కుంటోందని, ఇదంతా "నాటకం" అని ఆయన దుయ్యబట్టారు. ఆవిష్కరణ పేరుతో ఉద్యోగులను తొలగించడాన్ని చద్దా తీవ్రంగా ఖండించారు. సాంకేతిక పురోగతి, ముఖ్యంగా వంటివి ప్రజల జీవనోపాధిని దెబ్బతీసేలా ఉండకూడదని ఆయన వాదించారు. గురునానక్ దేవ్ బోధనలను ఉటంకిస్తూ, ఏ ఆవిష్కరణ అయినా ప్రజల శ్రేయస్సుకు ప్రాధాన్యతనివ్వాలని చద్దా నొక్కి చెప్పారు.ఇదిలా ఉండగా, అమెజాన్ సీఈఓ ఆండీ జాస్సీ సంస్థాగత పునర్వ్యవస్థీకరణను వేగవంతం చేశారు. మధ్య స్థాయి నిర్వహణను తగ్గించి, సంస్థ సమర్థతను పెంచడమే ఆయన లక్ష్యం. 2025 నాటికి మధ్య స్థాయి మేనేజర్లను 15% తగ్గించాలనే లక్ష్యాన్ని జాస్సీ ఇప్పటికే అధిగమించారు. ఓ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో జాస్సీ ఈ నిర్ణయాన్ని సమర్థించుకున్నారు. సంస్థలో ఎక్కువ మంది చేరితే, మధ్య స్థాయి నిర్వహణ పెరిగిపోతుందని, అనవసరమైన సమావేశాలు, చర్చలు పెరుగుతాయని ఆయన అన్నారు. నిర్వహణ స్థాయిలను తగ్గించి, ఉద్యోగులకు మరింత స్వాతంత్ర్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. జాస్సీ తీసుకున్న ఈ నిర్ణయాన్ని జెన్ Z ఉద్యోగులు స్వాగతిస్తున్నారు. సాంప్రదాయ నిర్వహణ శైలి కంటే స్వీయ-నిర్వహణను వారు ఎక్కువగా ఇష్టపడుతున్నారు. మధ్య స్థాయి నిర్వహణ బాధ్యతలు చేపట్టడానికి జెన్Z ఉద్యోగులు ఇష్టపడటం లేదని, పర్యవేక్షణ బాధ్యతలు లేకుండానే కెరీర్‌లో ఎదగాలని వారు కోరుకుంటున్నారని ఒక సర్వేలో తేలింది.

# పీనట్ బట్టర్ తినండి.. బరువు తగ్గండి..

పల్లీలతో తయారు చేసిన పీనట్ బట్టర్ తినటం వల్ల ఎన్ని లాభాలు ఉన్నాయో తెలిస్తే ఆశ్చర్య పోతారు. ముఖ్యంగా బరువు తగ్గాలనుకునే వారికి పీనట్ బట్టర్ ఓ మంచి ఎంపిక అవుతుంది. బరువు తగ్గడం అన్నది కొంతమందికి చిరకాల కల. వారు ఎంత ప్రయత్నించినా కేజి బరువు కూడా తగ్గలేకపోతుంటారు. నెలలు నెలలు జిమ్‌లో గడిపినా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతుంటుంది. నూటికి 99 శాతం కేసుల్లో సరైన డైట్ లేకపోవటం కారణంగానే బరువు తగ్గలేకపోతుంటారు. చాలా మందికి ఏం తినాలో.. ఏం తినకూడదో కూడా తెలీదు. కొన్ని ఆహార పదార్థాల విషయంలో అపోహలు ఉంటాయి. ముఖ్యంగా పీనట్ బట్టర్ విషయంలో. పల్లీలతో తయారు చేసిన పీనట్ బట్టర్ తినటం వల్ల బరువు పెరుగుతారని అనుకుంటూ ఉంటారు. పల్లీల్లో ఎక్కువ క్యాలరీలు ఉంటాయని భావించటం వల్ల ఇలా జరుగుతుంది. అయితే, పీనట్ బట్టర్ తింటూ కూడా బరువు తగ్గొచ్చుట. ఇది నేను చెప్పటం లేదు. పీనట్ బట్టర్ మీద జరిగిన పరిశోధనలు చెబుతున్నాయి.2018లో యూరోపియన్ జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్‌లో ఓ స్టడీ పబ్లిష్ అయింది. సైంటిస్టులు 3,75,000 మందిపై పరిశోధనలు చేశారు. వీరిని రెండు భాగాలు విభజించారు. వీరిలో ఓ భాగం తరచుగా పల్లీలు లేదా ఇతర నట్స్ తింటున్నవారు ఉన్నారు. రెండో భాగంలో అసలు పల్లీలు తినని వారు ఉన్నారు. వీరిలో పల్లీలు లేదా ఇతర నట్స్ తింటున్న వారు బరువు తగ్గారు. పల్లీలు, పీనట్ బట్టర్ తింటున్న పిల్లలు సరైన బరువు కలిగి ఉన్నారు. ఆరోగ్యంగా కూడా ఉన్నారు. పీనట్ బట్టర్‌లో ఉన్న ఫైబర్, హెల్తీ ఫ్యాట్స్, ప్రొటీన్ ఆకలిని తగ్గించి.. సంతృప్తిని, జీవక్రియను పెంచాయి. అయితే, కొంతమంది వ్యక్తుల్లో పీనట్ బట్టర్ బరువు తగ్గాలన్న ప్లాన్‌ను చెడగొట్టింది. ఇలా జరగడానికి కొన్ని ప్రత్యేక కారణాలు ఉన్నాయి. అవేంటంటే.. ఉప్పు లేదా చెక్కర కలిపిన బట్టర్ తినటం. మోతాదుకు మించి తినడం. చాక్లెట్ లేదా జెల్లీతో బట్టర్‌ను కలుపుకుని తినటం వల్ల ఇలా జరుగుతూ ఉంటుంది.